

చంద్రబాబును కలిసిన 'కోటపాటి'

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు కోటపాటి జనార్ధన్‌రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఎన్నికల ప్రత్యేక పరిశీలకులుగా పనిచేసిన సందర్భంగా పార్టీ గెలుపు పై చంద్రబాబు నాయుడుతో చర్చించారు. భవిష్యత్తులో పూతలపట్టు, ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతంలో అభివద్ధిపై మాట్లాడారు. టిడిపి గెలుపునకు కషిచేసిన నాయకులు కార్యకర్తలకు భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు తెలిపారు.

చంద్రబాబును కలిసిన కోటపాటి జనార్ధన్‌రావు

భవిష్యత్తు తేలేది నేడే..!

కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి హరినారాయణన్, ఎస్‌పి ఆరీఫ్

ప్రియదర్శిని వద్ద పోలీసుల బందోబస్తు దృశ్యం

సార్వత్రిక ఎన్నికల ఉత్కంఠకు నేటితో తెరపడనుంది. గత నెల 13న జరిగిన పోలింగ్ ఫలితాలు నేడు వెల్లడికానున్నాయి. నగరంలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్, ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘనటలు జరగకుండా ఏర్పాట్లు చేశారు. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి జిల్లా వ్యాపితంగా బార్లు, మద్యం షాపులు బంద్ చేశారు. 5వ తేదీ సాయంత్రం వరకు కొనసాగనుంది. జిల్లా వ్యాపితంగా 144 సెక్షన్ ప్రకటించారు. ప్రియదర్శిని కాలేజీకి వెళ్లే మార్గాలను పోలీసులు మూసేశారు. కేవలం కౌంటింగ్‌కు సంబంధించిన వ్యక్తులకు మాత్రమే అనుమతిచ్చారు. కనుపర్తిపాడు వెళ్లడానికి ప్రత్యామ్నయ మార్గాలను చూశారు. ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించనున్నారు. ఉదయం 10 గంటలకు ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి. జిల్లా వ్యాపితంగా ఎనిమిది నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 20 నుంచి 24 రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నాయి...

- -ఉదయం 8గంటల నుంచి కౌంటింగ్
- -జిల్లాలో 144 సెక్షన్ అమలు
- -బార్లు, మద్యం షాపులు బంద్
- -మధ్యాహ్నానికి ఫలితాలు వెల్లడి
- -'ప్రియదర్శిని' అష్టదిగ్బంధనం
- -జిల్లావ్యాపితంగా పోలీసుల ఆంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం క్షణ క్షణం ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. టిడిపి, వైసిపి నేతలు గెలుపుపై ఎవరి ధీమాలో వారు ఉన్నారు. మరో వైపు ఎగ్జిట్ ఫలితాలు ఎవరికి వారికి అనుకూలంగా రావడంతో మరింత ఉత్కంఠ నెలకొంది. బెట్టింగులు పెద్ద ఎత్తున పెట్టారు. నగరంలోని కనుపర్తిపాడు ప్రియ దర్శిని ఇంజినీంగ్ కాలేజీలో ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. ఆయా పార్టీల కౌంటింగ్ ఏజెంట్ల ఉదయమే కౌంటింగ్ సెంటర్‌కు చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడంచెల భద్రత పెట్టారు. ప్రియదర్శిని కాలేజీ అష్ట దిగ్బంధనంలో ఉంది. పోలింగ్ అధికారులు, సిబ్బంది, పోలీసులు, ఏజెంట్లు, మీడియా తప్ప ఎవరికీ అనుమతి లేదు. పాస్ ఉన్నవారిని మాత్రమే ఆ ప్రాంతంలోకి అనుమతిస్తున్నారు. నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాలకు చెందిన ఈవిఎంలను ఇక్కడ లెక్కించనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికలు నిర్వహించారు. సుమారు 80 శాతం పోలింగ్ జరిగింది. నెల్లూరు నగరంలో గతం కంటే భిన్నమైన ఓటింగ్ జరిగింది. సర్వేపల్లి, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కోవూరు నియోజకవర్గాల్లో సుమారు 83 శాతం భారీ పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కిస్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 25 వేల పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి. ఇది ఇప్పటి వరకు జరిగిన రికార్డు పోలింగ్ ఉదయం 10 గంటలలోపు ఈ ఫలితాలు వెల్లడికానున్నాయి. పోస్టల్ ఓట్ల లెక్కింపులోని వివాదాలు సుప్రీంకోర్టు ఉత్తర్వులతో సర్దుమణిగింది. పోస్టల్ బ్యాలెట్ విషయంలో అధికార సంతకం, సీల్ లేకపోయినా ఆ ఓట్లను లెక్కించాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ముగిసిన వెంటనే ఈవిఎలను లెక్కిస్తారు. 14 టేబుళ్ల ఏర్పాటు చేశారు. నియోజకవర్గాల ఓటర్లను బట్టి 21 నుంచి 24 రౌండ్లలో పూర్తి చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు ఫలితాలు ఓ కొలిక్కి వచ్చినా మధ్యాహ్నం 3 గంటలకు తుదిఫలితాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

కౌంటింగ్ కేంద్రానికి చేరిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులు

వస	నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	రౌండ్లు
1	కందుకూరు	228979	203637	20
2	కావలి	238553	198066	23
3.	ఆత్మకూరు	215401	179829	20
4.	కోవూరు	267345	211976	24
5.	నెల్లూరు సిటి	239497	171763	18
6.	నెల్లూరు రూరల్	280888	190324	21
7	ఉదయగిరి	241677	197970	24
8	సర్వేపల్లి	232011	194618	21
మొత్తం		1944285	1548183	

144 సెక్షన్..మద్యం షాపులు బంద్..!

ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్న వేళ జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసులతోపాటు, కేంద్ర బలగాలు మోహరించాయి. కౌంటింగ్ జరిగే ప్రియదర్శిని కాలేజీ ప్రాంతం మొత్తం భారీ గేట్లు, పోలీసులను నియమిం చారు. జిల్లా వ్యాపితంగా 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. ఎక్కడా ముగ్గురికంటే ఎక్కువ మంది గుమికూడకుండా చర్యలు తీసుకున్నారు. సోమవారం రాత్రి నుంచి ప్రియదర్శిని కాలేజీ ప్రాంతంలో పోలీసులు ఆంక్షలు విధించారు. కనుపర్తిపాడు వెళ్లే మార్గాల రూట్ మార్పు చేశారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు తప్ప మరోవాహనం అటు వెళ్లకుండా చేశారు. జాతీయ రహదారి నుంచి గొలగముడికి వెళ్లే మార్గాన్ని మూసేశారు. మరో దారిలో వెళ్లాలని పోలీసులు తెలిపారు. కేవలం కౌంటింగ్‌కు సంబంధించి ఎన్నికల అధికారి అనుమతి ఉన్న వారికి మాత్రమే ఆ ప్రాంతంలో అనుమతి ఇవ్వనున్నారు. స్థానిక జెడ్‌పి హైస్కూల్ వద్ద మాత్రమే పార్కింగ్ ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి కాలేజీ వద్దకు ప్రత్యేక వాహన సదుపాయం కల్పించారు. ఒక్కసారి లోనికి వెళ్లిన ఏజెంట్లకు మళ్లీ బయటకు రాకూడని అధికారులు తెలిపారు. ఎక్కడైనా వివాదాలు జరుగుతాయనే భయంతో బాణ సంచా దుకాణాలు మూసేశారు. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి జిల్లా వ్యాపితం మద్యం షాపులు, బార్లను మూసేశారు. ఐదో తేదీ వరకు కొనసాగనుంది. కొన్ని సంస్థలకు సెలవు ప్రకటించారు. ఏజెంట్లకు ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా అతిక్రమిస్తే బయటకు పంపడంతోపాటు, కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయనున్నారు. పూర్తి ఫలితాలు వెల్లడించే వరకు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

కౌంటింగ్ జరుగుతుందిలా..!

ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీ వద్ద నార్త్ బ్లాక్‌లో కౌంటింగ్ ప్రక్రియ సాగుతోంది. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్‌లో భద్రంగా ఉన్న ఈవిఎలను నేడు ఉదయం సీల్ తీయనున్నారు. టిడిపి, వైసిపిలతో పాటు ఇతర పార్టీల ఏజెంట్లను దగ్గర పెట్టుకొని స్ట్రాంగ్ రూమ్ సీల్స్ తీస్తారు. అటు తరువాత ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు రూమ్‌లకు బాక్స్‌లు తీసుకెళతారు. జిల్లా వ్యాపితంగా ఉన్న 19.44 లక్షల ఓట్లు ఉన్నాయి. ఇవి కాకుండా వెంకటగిరి నియోజకవర్గంలోని మూడు మండలాల ఓట్లు తిరుపతి ప్రాంతానికి తరలించారు. కందుకూరు నియోజకవర్గంలో 2,03,637 ఓట్లు పోలయ్యాయి. ఇందుకోసం 14 టేబుళ్ల ఏర్పాటు చేశారు. 20 రౌండ్లలో ఫలితాలు వెల్లడిస్తారు. కావలి నియోజకవర్గంలో 1,98,066 ఓట్లు 14 టేబుళ్ళ, 23 రౌండ్లు, ఆత్మకూరు 1,79,829 ఓట్లు 20 రౌండ్లు, కోవూరు 2,11,976 ఓట్లు 24 రౌండ్లు, నెల్లూరు సిటీ 1,71,763 ఓట్లు 18 రౌండ్లు, నెల్లూరు రూరల్ 1,90,324 ఓట్లు, 21 రౌండ్లు, సర్వేపల్లి 1,94,618 ఓట్లు 21 రౌండ్లు, ఉదయగిరి 1,97,970 ఓట్లు 24 రౌండ్లల్లో ఓట్ల లెక్కిపు పూర్తి చేస్తారు. అధికారిక లెక్కల ప్రకారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటలలోపు ఓట్ల లెక్కింపు పూర్తి చేస్తామని అధికారులు ప్రకటించారు. అధికారికంగా ఎన్నికైన ఎంఎల్ఎలకు ఆర్ఒలు అర్హత పత్రాలు అందజేస్తారు.

నగరంలోని హోటళ్లుఫుల్ ..!

నగరంలో ఓట్ల లెక్కింపు నేపథ్యంలో జిల్లా వ్యాపితంగా ఏజెంట్లకు, టిడిపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులతో నగరంలోని ప్రధాన హోటళ్లు నిండిపోయాయి. మంగళవారం ఉదయమే కౌంటింగ్ సెంటర్‌కు చేరుకోవాల్సి ఉండడంతో సోమవారం మధ్యాహ్నానికి కందకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, సర్వేపల్లి, కావలి, ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో టిడిపి, వైసిపి ఆఫీసుల వద్ద పోలీసుల పహరా కనిపిస్తోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘనటనలు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

కౌంటింగ్ హాలులో ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలకు చెందిన ఐఐటి , మెడికల్ అకాడమీమి విద్యార్థి ఎ శ్యామ్ సిద్విలాస్‌కు జాతీయస్థాయిలో నిర్వహించబడిన ఐ.ఐ.టి జె.ఈఈ అడ్వాన్స్ 2024 పరీక్షలో 142 మార్కులు సాధించారని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు , కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కరరావు, బెజవాడ నరేంద్రబాబు తెలిపారు.కందుకూరు పట్టణ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అటు రాష్ట్ర స్థాయి పరీక్షల్లో గానీ, జాతీయ స్థాయి ఫలితాల్లో గానీ అసాధారణ ఫలితాలను సాధిస్తూ ముందుకు పోతున్న విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల యాజమాన్యం అభినందించింది.

దేహదానం చేసిన శ్రీరాములు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీరాములు కోరిక మేరకు ఆయన మృతిచెందిన తర్వాత వారి కుటుంబ సభ్యులు ఎల్‌పి ప్రసాద్ కంటి వైద్యశాలకు నేత్రదానం, నారాయణ మెడికల్ కళాశాలకు దేహసమర్పణ చేశారు. ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు మండలం, వినోదరాయునిపాలెం ప్రాంత నివాసి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీరాములుకు ముగ్గురు కుమార్తెలున్నారు. శ్రీరాములు ఉద్యోగ విరమణ చేసిన అనంతరం సతీమణి మరణించడంతో నగరంలో నివాసం ఉంటున్న కుమార్తెలు సింగమనేని విజయలక్ష్మీ, బెజవాడ శివకుమారి, సింగమనేని లక్ష్మీల వద్ద ఉండేవారు. సోమవారం మరణించడంతో తన మరణానంతరం తన నేత్రాలను, దేహానిన వైద్య కళాశాలకు డొనేట్ చేయాలని తీసుకొన్న నిర్ణయం ప్రకారం నేత్రదానం, దేహసమర్పణ చేశారు. మరణం చివరి అంచున ఉన్న వారిని కలవడం నేత్ర దానం, శరీరదానం గురించి ఒప్పించి, వారి కుటుంబ సభ్యులను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములను చేస్తున్న ఉద్యమకారులు , ప్రముఖన్యాయవాది ఎం బ్రహ్మం అభినందనీయులను పలువురు అభినందించారు. ఈకార్యక్రమానికి సహ కరించిన ఆ కుంబసభ్యులు అభినందనీయులులని ప్రజాసైన్స్ వేదిక బాధ్యులు, డాక్టర్ జి.విజయకుమార్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు జి శ్రీనివాసులు తెలిపారు.



శ్రీరాములు (ఫైల్)

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : ఈనెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ శ్రీకాకుళం జిల్లాలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ కేవలం విద్యార్థులు పక్షాన పోరాటటమే కాకుండా వారికి మంచి విషయాలను శాస్త్రీయ ఆలోచనా పద్ధతిలో వివరిస్తున్నట్లు తెలిపారు. నూతన విద్యా సంవత్సరంలో విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తామని ఆయన తెలిపారు.

జిల్లాలో 144 సెక్షన్ అమలు

మద్యం విక్రయాలు నిషేధం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని, 5వ తేది వరకు మద్యం విక్ర యాలను నిషేధిస్తున్నట్లు ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. సోమవారం సార్వ్రకతిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీసు అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించి దిశానిర్ధేం చేశారు. ముందుగా కౌంటింగ్, చుట్టుపక్కల పరిసరాలు, పార్కింగ్ ఏరియాలను సెక్టార్లుగా విభజించి నిర్వహిం చాల్సిన విధులను క్షుణ్ణంగా వివరించారు. కౌం టింగ్ ప్రక్రియకు పటిష్ఠ భద్రత నడుమ సర్వం సన్నద్ధం చేశామన్నారు. మూడంచెల భద్రత, రూఫ్ టాప్ బందోబస్తు ఏర్పాటుతో పాటు సాయుధ బలగాల ద్వారా ఫుట్ పెట్రోలింగ్ పార్టీ, మొబైల్ పార్టీ లను మొహరించి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. జూన్ 3 సాయంత్రం 6 గంటల నుండి 5 వ తేది ఉదయం వరకు డ్రైడే ను నిక్కచ్చిగా అమలు చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల పాటు నాకా బందితో పాటు లాడ్జిలు, హోటళ్లలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్స్ వద్ద ఏర్పాటు చేసిన యాక్సిస్ కంట్రోల్ ద్వారా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రిటర్నింగ్ అధికారి జారీ చేసిన అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి కౌటింగ్ కేంద్రాల్లోకి అనుమతిం చాలన్నారు. కౌంటింగ్ పరిధిలో ట్రాఫిక్ రెగ్యులేషన్, వాహనాల పార్కిం గుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్‌పి ఏఆర్ శ్రీని వాసరావు, సిఐడి అడిషనల్ ఎస్‌పి, ఎస్‌డిపిఒలు, సిఐలు, ఎస్ఐలు, ఎస్‌బి,ఆర్ఐలు బందోబస్త్‌లో పాల్గొంటారు.

మాట్లాడుతున్న ఎస్‌పి ఆరీఫ్

నోడల్ ఆఫీసర్‌గా ఆదిశేషయ్య

నెల్లూరు : కౌంటింగ్ కేంద్రమైన ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో నిరంతరంగా విద్యుత్‌ను సరఫరాచేసేందుకు నోడల్ ఆఫీసర్‌గా చీఫ్ జనరల్ మేనేజర్ కె.ఆదిశేషయ్యను నియ మించినట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. ఇటీవల నగరానికి వచ్చిన చీఫ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సఫరాకు చర్యలు పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఇక్కడే ఉంటారన్నారు. సూపరిటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ఇప్పటికే అవసరమైన అన్ని చర్యలు తీసు కున్నామన్నారు. అధికారులు సిబ్బంది ప్రోత్సాహకంతో కౌంటింగ్ పక్రియ కు చిన్న అంతరాయం కూడ కలుగకుండా పూర్తి చేస్తామని తెలిపారు.

కౌంటింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి -నెల్లూరు :ప్రియదర్శిని కళాశాలలో ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేశామని కలెక్టర్ ఎం. హరినారాయణన్ తెలిపారు. సోమవారం ఆయన ప్రిదర్శిని ఇంజనీ రింగ్ కాలేజీలో కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం8గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 8.30 గంటలకు ఇ.వి.ఎం ల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందనా్రను. ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం 1110మంది, వీరితో కలిపి పోలీస్, హెల్పర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం సుమారు 3 వేల మందిని సిబ్బందిని కౌంటింగ్ ప్రక్రియ కు వినియోగి స్తున్నామన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు : డిఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా నగర, రూరల్ నియోజకవర్గ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు రూరల్ డిఎస్‌పి పి.వీరాంజనేయరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్‌లో మంగళవారం సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు కొన్ని సూచనలు పత్రికలకు విడుదల చేశారు. ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్ మీదుగా కనుపర్తిపాడు వెళ్ళే మార్గంలోని ట్రాఫిక్ నిలిఎ వేశామన్నారు. గొలగమూడి దేవాలయంనకు వెళ్ళే భక్తులు జాతీయ రహదారి కాకుటూరు మీదుగా వెళ్లాలని సూచించారు. గూడూరు నుంచి నగరంలోకి వచ్చే ప్రయాణికులు అయ్యప్పగుడి మీదుగా వెళ్లేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు. కావలి నుంచి నగరంలోకి వచ్చే ప్రయాణికులు మెడి కవర్ ఆస్పత్రి నుంచి నగరంలోకి ప్రవేశం చాలన్నారు. నేషనల్ హైవేపై దూరప్రాంతాలకు వెళ్లే బస్సులు, లారీలకు ఎటువంటి ఆంక్షలు లేవన్నారు. మినీబైపాస్ నుంచి నేషనల్ హైవేపై వెళ్లేందుకు సుందం'య్య కాలనీ నుండి మెడికవర్ హాస్పిటల్ వరకు అనుమతి లేదన్నారు. నగరం నుంచి కొండాయపాలెం చర్చి మీదుగా నేషనల్ హైవేపైకి అనుమతి లేదన్నారు. కౌంటింగ్ నకు వచ్చే నాయకులు, ఏజెంట్ల కార్లు, బస్సులు వంటి వాహనాలకు కనుపర్తిపాడు జడ్‌పి హైస్కూల్లో బైకులకు స్కూల్ కు పడమర వైపున ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయాలన్నారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ ,144 సెక్షన్ అమ లులో ఉన్నందున బాణా సంచా కాల్చడం, విజయోత్సవ ర్యాలీలు చేపట్టడం నిషేధమన్నారు.

డిఎస్‌పి వీరాంజనేయురెడ్డి

టిడిపి కుట్రలపై అప్రమత్తం : వైసిపి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఓట్ల లెక్కింపుల్లో టీడీపీ కుట్రలకు పాల్పడే అవకాశం ఉందని ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య సూచించారు. నేడు ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకొని సోమవారం ఆయన కౌంటింగ్ ఏజెంట్లకు సూ చనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర య్య గౌడ్ మాట్లాడుతూ ఈ ఎన్నిక ల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తోందని తెలుసుకున్న టీడీపీ కుట్రలకు తెరదీసేందుకు సిద్ధమైందన్నారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలో టీడీపీ దాడులకు పాల్పడే అవకాశం ఉందని చెప్పారు. ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు, 8.30 నుంచి ఈవిఎం లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. దాంతో ఉదయం 7గంటల లోపల కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచిం చారు. ఈ మేరకు మండలానికి సంబంధించి మొత్తం 50 పోలింగ్ బూత్‌లకు గాను 17వ రౌండ్ నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. రా ష్ట్ర ప్రజల విశ్వసనీయతను కోల్పోయిన టీడీపీ, జనసేన, బీజేపీ (కూటమి) ఓటమి బాటలో పయనిస్తోందని స్పష్టం చేశారు. ఈ నెల 9వ తేదీ ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదని అర్థం చేసుకున్న కూటమి (టీడీపీ,జెఎస్‌పి,బీజేపీ) అక్రమాలకు పాల్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బీచ్‌లో పాస్టర్ మృతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కోడూరు సముద్ర తీరంలో పాస్టర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి. నెల్లూరు ఎన్‌టిఆర్ నగర్ రాయపుపాలెం ప్రాంతానికి చెందిన కరణం జాన్ బాబు (40) ఆదివారం కోడూరు బీచ్ లో మృతి చెందారు. కోవూరు చర్చ్ రోడ్డు ప్రాంతంలో గల ఓ చర్చిలో జాన్ బాబు పాస్టర్‌గా పని చేస్తున్నారని భార్య ఆదిలక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వరుసకు చెల్లెలు శైల తనకు ఫోన్ ద్వారా తన భర్త మృతి సమాచారాన్ని అందించినట్లు మతుడు జాన్ బాబు భార్య ఆదిలక్ష్మి పోలీసులకు తెలిపింది. తన భర్త తెల్లవారు జాము నుంచి ఊపిరి అందక ఇబ్బంది పడినట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్నట్లు తెలిపింది. ఈ సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటన్రీవ స్థలికి చేరుకొని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. తన భర్త మరణంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆదిలక్ష్మి పోలీసులకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. జాన్ బాబుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు సమాచారం.



మృతిచెందిన జాన్ బాబు

మెజారిటీపై పందేల జోరు

ప్రజాశక్తి-కందుకూరు : కొద్ది గంటల్లోనే ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో రకరకాల పందాలు కందుకూరు నియోజక వర్గంలో వేశారు. కందుకూరు నియోజకవర్గం లోని ఉలవపాడు గుడ్లూరు రెండు మండలాలలో వైసిపికి 4000 మెజార్టీ రాదని, టిడిపికి వస్తుందని వైసిపి వారు రూ. 20 లక్షల రూపాయలు పందాలు వేశారు. 3999 ఓట్లు వస్తే తెలుగుదేశం తరుపున పెట్టిన అభ్యర్థికి డబ్బులు వస్తాయి 4000 ఆపైన ఓట్లు వస్తే వైసిపి తరుపున పెట్టిన వ్యక్తికి డబ్బులు వచ్చే విధంగా ఒప్పందం కుదిరింది. ఎన్నికల ప్రారంభమైన నాటి నుంచి ఉలవపాడు గుడ్లూరు మండలాల్లో వైసిపికి ఆధిక్యత వస్తుందనే ప్రచారం ఉంది. 2019 ఎన్నికల్లోనూ ఈ రెండు మండలాల్లో వైసిపికి భారీ మెజారిటీ వచ్చింది. ఈసారి పరిస్థితులు మారాయని వైసిపి మెజార్టీని తెలుగుదేశం తగ్గించిందని అంచనాలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 4 వేల ఓట్ల మెజారిటీపై పందేలు జరిగాయి. దీంతోపాటు గుడ్లూరు మండలం, పరకంఠపాడులో వైసికి 250 ఓట్లు మెజార్టీ రాదని, తెలుగుదేశం నాయకులు వస్తుందని వైసిపి నాయకులు పందాలు వేయటం జరిగింది.

నేటితో ఉత్కంఠకు తెర

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గ ప్రజల ఉత్కంఠకు నేడు తెర పడనుంది. గత నెల 13న జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు నెల్లూరులో జరగనుంది. గత కొద్దిరోజులుగా ప్రజలు ఆసక్తిగా, ఉత్కంఠగా ఎదురు చూస్తున్న కందుకూరు నియోజకవర్గం ఫలితం మంగళవారం వెలువడనుంది. నియోజకవర్గంలో 22,8979 ఓట్లు ఐదు మండలాల్లో ఉన్నాయి. 13వ తేదీ జరిగిన ఎన్నికల్లో 20, 3639 ఓట్లు పోలయ్యాయి. ఈ ఓట్లను లెక్కించడానికి నెల్లూరు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు చేశారు. 14 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 20 రౌండ్ల ఓట్లు లెక్కింపు జరుగుతుంది. ఫలితం ఎవరి వైపు ఉందనేది మధ్యాహ్నం ఒంటి గంటకి కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కందుకూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో కలిసిన తర్వాత మొట్టమొదటిసారి జరిగిన ఎన్నికలు ఇవి .ప్రజల ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తునారో అంతకన్నా ఉత్కంఠగా పందెం రాయుళ్లు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. అభ్యర్థులు ఇంటూరి నాగేశ్వరరావు, బుర్రా మధుసూదన్ యాదవు విజయం తమకు వరించాలంటూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుర్రా మధుసూదన్ యాదవ్,ఇంటూరి నాగేశ్వరరావు అభిమానులు పార్టీ శ్రేణులు తమ అభ్యర్థులు గెలవాలని దేవాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఇంటూరి నాగేశ్వరరావు స్వగ్రామమైన బడేవారిపాలెంలో తెలుగు యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టి నాగేశ్వరరావు గెలవాలని పూజలు చేశారు.

మద్యం పట్టివేత

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ పోలీసులు సోమవారం అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు వివరాలిలా ఉన్నాయి. కావలి పట్టణ కచ్చేరిమిట్టకు చెందిన కొమ్ము చిట్టిబాబు అను అతను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కావలిలోని మద్యం షాపుల వద్ద నుండి మద్యం బాటిళ్లు తెచ్చుకొని,అధిక రేట్లకు అమ్ముకొనుటకు గాను మద్యం బాటిళ్లు తీసుకొని ముసునూరు సెంటర్ వద్ద నుండిపోతుండగా సదరు చిట్టిబాబును అరెస్టు చేసి అతని వద్ద నుండి మొత్తం 50 మలబార్ హౌస్ ప్రీమియం విస్కీ బాటిళ్లను కావలి రూరల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస రావు సోమవారం సాయంత్రం 19.30 గంటలకు పట్టుకుని మద్యాన్ని అరెస్ట్ చేశారు. బిట్రగుంట గ్రామానికి చెందిన బదుగు ప్రభాకర్ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కావలి టౌన్‌లోని మద్యం షాపుల వద్ద మద్యం బాటిళ్లు తెచ్చుకొని, అధిక రేట్లకు అమ్ముకొనుటకు గాను మద్యం బాటిళ్లు తీసుకొని పోతుండగా సదరు ప్రభాకర్‌ను అరెస్టు చేసి, అతని వద్ద నుండి 24 క్వార్టర్ బాటిల్స్ (180 ఎంఎల్) వైట్ హాల్ బాటిల్స్, 26 క్లాసిక్ రెడ్ బాటిళ్లు (180 ఎంఎల్) మొత్తం 50 బాటిళ్లను కావలి రూరల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు పట్టుకుని నిందితుడిని అరెస్టు చేశారు.

మాట్లాడుతున్న రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి

జెబి కళాశాలకు ప్రత్యేక గుర్తింపు

ప్రజాశక్తి-కావలి

24 (ఎ) బెటాలియన్ నెల్లూరులో నిర్వహించిన ఎన్.సి.సి. పరీక్షల్లో కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఎన్.సి.సి. 'సి' సర్టిఫికెట్ కయ్ నిర్వహించిన పరీక్షల్లో వారు 98శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో ఎన్.సి.సి. యూనిట్స్ ఉన్న అన్ని కళాశాలల కేడెట్లు ఈ 'సి' సర్టిఫికెట్ పరీక్షకు హాజరు కాగా, కేవలం జవహర్ భారతి ఎన్.సి.సి. కేడెట్ (సీనియర్ అండర్ ఆఫీసర్) సి.హెచ్.సుకుమార్, థర్డ్ బి.వి.ఒ.సి. (ఆక్వా కల్చర్) మాత్రమే 'ఏ' గ్రేడ్ సాధించడం విశేషం. అదే విధంగా 'బి' సర్టిఫికెట్‌కు నిర్వహించిన పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా జవహర్ భారతి కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జె.బి. కళాశాలలోని ఎన్.సి.సి. విభాగానికి ఉన్న ప్రత్యేక గుర్తింపును ఈ విద్యార్థులు కూడా కొనసాగించడం అభినందనీయమని ప్రసంశించారు. జెబి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ వి.సుధాకరరెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మాల్యాద్రి, వైస్ ప్రిన్సిపాల్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, ఎ.ఎన్.ఒ. లెఫ్టినెంట్ జె.ఎస్. కిరణ్ కుమార్, కేడెట్లు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు

ప్రజాశక్తి-కోవూరు

ఖరీఫ్ సీజన్లో రైతులకు విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారిణి శ్రీలక్ష్మి హెచ్చరించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల షాపుల్లో ముందు నిల్వ .ధరలను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.వ్యవసాయ అధికారుల నుంచి స్టాకు రిజిస్టర్లో .బిల్లు పుస్తకాలు ధ్రువీకరించుకోవాలని సూచించారు.విత్తనాలకు సంబంధించి .సర్టిఫికెట్, ఇతర వివరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ఉత్పత్తులకు తప్పనిసరిగా రశీదు తీసుకొని పంటకాలం పూర్తయ్యేవరకు భద్రంగా ఉంచుకోవాలన్నారు.

ఘనంగా కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-సంగం

సంగంలోని శ్రీ రామచంద్రాపురం రామాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను పరిమళ పుష్పాలతో అలంకరించి మండపంపై కొలువుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం అర్చకుల వేదమంత్రాల నడుమ అత్యంత వైభవంగా సాగింది. భక్తులు స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని తిలకించి తరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించి తరించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 779పొగాకు బేళ్ళను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 692పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 70పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 30ఎన్ బి35సిఆర్ 04బిఆర్ 01ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 17పొగాకు బేళ్లను వేళానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.330కాగా కనిష్ఠ ధర రూ.205, సగటు ధర రూ.275.28 నమోదు కాగా, వేలంలో 20మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

బాధ్యులపై కఠిన చర్యలు చేపడతాం..

మాట్లాడుతున్న ఎస్ఐ అనూష

ప్రజాశక్తి-సీతారామపురం

ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎటువంటి వారికైనా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పత్తిపాటి అనూష తెలిపారు. సోమవారం సీతారామపురంలోని అన్ని దుకాణాల యజమానులకు ఆమె పలు సూచనలు చేశారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎనికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీస్ ఉన్నతాధికారుల సూచనల ప్రకారం మండలంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని వాటి ప్రకారం ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకుండా, ర్యాలీలు, సంబరాలు వంటివి జరగకుండా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సాధారణంగా తీసుకుని ఎన్నికల ఫలితాలను సంయమనంగా స్వీకరించాలన్నారు. 30 పోలీస్ యాక్ట్ ప్రకారం బాణసంచా పేల్చడం, ప్రజలు సమావేశాలు సంబరాలు నిర్వహించడం వంటివి జరగకూడదన్నారు. బాణసంచా దుకాణదారులు, పెట్రోల్ బంకు, లూజు పెట్రోల్ బంకు యజమానులకు నోటీసులు అందించామని, ఇతర షాపుల యజమానులతో మాట్లాడి కౌంటింగ్ రోజున షాపులు మూసివేయాలని నిర్ణయించామన్నారు. ఎమర్జెన్సీ దుకాణాలు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. సీతారామపురం మండలంలో సీతారామపురం, బసినేనిపల్లి, సింగారెడ్డిపల్లి గ్రామాలలో పోలీస్ పికెట్‌లను, మండల మొత్తం రెండు మొబైల్ పార్టీలు తిరుగుతాయని సుమారు 20మంది అదనపు పోలీసు సిబ్బందిని పోలీస్ ఉన్నతాధికారులు నియమించారన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఏ పార్టీ వారు గెలిచినా సంబరాలు చేసుకోవడానికి అనుమతులు లేవన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉండాలని 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు నిబంధనలను పాటిస్తూ సహకరించాలన్నారు. ఆయా పార్టీల సోషల్ మీడియా గ్రూపులలో ఇతరులను కించపరిచేలా, అవమానపరిచేలా అసత్యపు ప్రచారాలను చేయకూడదని సోషల్ మీడియా గ్రూపు అడ్మిన్లు జాగ్రత్తలు వహించాలన్నారు. సీతారామపురంలో ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా సహకరించి జిల్లాలో సీతారామపురం మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆమె ప్రజలను కోరారు.

ప్రజాశక్తి-కలిగిరి :

జూన్ 4వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని కలిగిరి, వింజమూరు, జలదంకి, కొండాపురం మండలాల ప్రజానీకానికి పోలీసువారి హెచ్చరిక జారీ చేస్తున్నామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు. ముందస్తు చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నలుగురు అంతకంటే ఎక్కువగా బహిరంగ ప్రదేశాలలో గుమ్మిగూడి ఉండరాదని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలన్ని పోలీసు నిఘాలో ఉన్నాయని, జూన్ 3వ తేదీ రాత్రి నుండి 4వ తేదీ రాత్రి వరకు రెస్టారెంట్లు, హోటల్స్, లాడ్జీలు అన్ని మూసి వేయాలన్నారు. ఎక్కడా బహిరంగ భోజనాలు, సంబరాలు కాని చేయకూడదని, లాడ్జీల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండరాదని జూన్ 6వ తేదీ వరకు ఎటువంటి విజయోత్సవ ఉత్సవాలు కానీ సంబరాలు కాని చేయడానికి ఎలాంటి అనుమతి లేదని ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ సోషల్ మీడియాలో సందేశాలు పంపడం, బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా పై పోలీస్ వారి ఆదేశాలు పాటించకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : కౌంటింగ్ రోజున ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని కె.తిరుపతయ్య హెచ్చరించారు. సోమవారం నుండి ఉదయగిరి నియోజక వర్గం వరికుంట పాడు మండలంలో144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని ఈ సెక్షన్ వల్ల ఎక్కువమంది గుంపులుగా రచ్చబండల మీద, టీ బంకులు, కిరాణా దుకాణాల వద్ద ఉండకూడదు. మీ అవసరాలు తీర్చుకొని వెంటనే ఇళ్లకు వెళ్లాలన్నారు. ఎటువంటి ఊరేగింపులు, మైక్ పరిమిషన్ కానీ మొదలగు వాటికి అనుమతి లేదని తెలిపారు. ఈ మూడు రోజులు సోషల్ మీడియా వేదికగా ఉన్న వాట్సాప్ యాప్, ఫేస్‌బుక్ మొదలగు వాటిలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మెస్సేజ్‌లు పోస్ట్ చేయరాదని తెలిపారు. అలా చేసిన వారిపైన గ్రూపు అడ్మిన్‌పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కనుక అడ్మిన్లు వారికున్న గ్రూపులను ఎవరు మెస్సేజ్ చేయకుండా గ్రూప్‌లాక్ చేయాలన్నారు. 4న జిల్లా మొత్తం కర్ఫ్యూ ఉంటుందని ఎవరూ కూడా బయటకు రాకూడదు ఒకవేళ బయటకు వచ్చి కేకలు వేయడం కానీ, ఫైర్ క్రాకర్స్ కాల్చడం కానీ, ఎటువంటి హింసాత్మక ఘటనలకు పాల్పడిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. యువత భవిష్యత్తును కేసుల్లో ఇరుక్కొని నాశనం చేసుకోవద్దన్నారు. పై విషయాలు అన్ని దృష్టిలో ఉంచుకొని ఈ వారం రోజులు సమన్వయం పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

ప్రజాశక్తి-కావలి

మంగళ వారం జరుగనున్న కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులకు చెందిన అభిమానులు, ప్రజలు అధికారులకు సహకరించాలని మహిళా సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద విజ్ఞప్తి చేశారు. మే 13న 2024వ సంవత్సరపు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున కొన్ని పార్టీల నేతలు కొన్ని నియోజకవర్గాల్లో హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఆ పోలింగ్ కేంద్రాల వద్దనున్న పోలీసులు కొన్ని రాజకీయ పార్టీల నేతలకు అనుకూలంగా పక్షపాత వైఖరితో హింసకు పాల్పపైన దుండగులను అదుపు చేయడంలో విఫలులైన నేపథ్యంలో, కొన్ని పార్టీల అధినేతలు హింసకు ప్రేరేపించే ప్రలాపనలు చేశారని గుర్తు చేశారు. కనీసం కౌంటింగ్ రోజైనా అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల ఓట్లను లెక్కించే కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని అమాయక ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు. ఏ పార్టీ నేతలైనా తమ పార్టీల కార్యకర్తలను, ఏజెంట్లను హింసకు పాల్పడకుండా తగిన ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేందుకు సహకరించేలా సిద్ధం చేసే, సూచనలిచ్చి కౌంటింగ్ కేంద్రాలకు పంపాలన్నారు. హింస - ప్రతిహింసలు ప్రజాస్వామ్య వ్యవస్థలో నిషేధమని తెలుసుకోవాలన్నారు. గెలుపోటములు ఈవిఎంలలో ఎటు ఉంటాయో అని, ఎవరు గెలిచినా.. ఎవరు ఓడినా.. అది ఓటర్ల అభిప్రాయంగా గౌరవించాలని కోరారు.

బాధితులకు చెక్కును అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

రూ.70 వేలు వితరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన 7 కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యా అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.70 వేలు నగదును వితరణ చేశారు. గత కొన్ని నెలలుగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి ఖర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న రూ.10వేలు ఆర్థిక సహాయం కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతుంది. 18వ వార్డు గుండ్లూరు సుబ్బారావు, 5వ వార్డు పరిధిలోని ఉప్పుటూరు సుబ్రహ్మణ్యం, 8వ వార్డు పరిధిలోని గాలి కమలమ్మ, 1వ వార్డు పరిధిలోని కోలా అంకమ్మ, 1వ వార్డు పరిధిలోని నల్లగట్ల పెంచలయ్య, 18వ వార్డు పరిధిలోని షేక్. మునీర్జా, 18 వార్డు పరిధిలోని షేక్ పర్వీన్, ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ కుటుంబాలను ప్రత్యక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.70వేలు వారికి వితరణ చేశారు. ఈ సందర్భంగా కంచి పరమేశ్వర్ రెడ్డి పేద కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు రూ.10వేల అందజేసిన నిత్యఅన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తమ కష్టాల కడలి ఈ వేసవి ఎండ వలె ఉండగా మీ చల్లని మనసుతో ఆకాశాన్ని మేఘామృతం చేసి వర్షం వలె జారుపడినట్లు తమ కష్టాలను కూడా తీర్చడానికి ప్రత్యక్షంగా వచ్చాడని కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపు అవకాశాలపై నాయకుల లెక్కలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మంగళవారం ఎన్నికల కౌంటింగ్‌లో ఏ పార్టీ విజయం సాధిస్తుందా అని తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు లెక్కలు వేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఎగ్జిట్ పోల్స్ రెండు పార్టీలకు అవకాశం ఉందని తెలుపడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎఎస్‌పేట మండలంలోని గుంపర్లపాడు ధర్మవరం శ్రీకొలను, శ్రీకొలం, హసనాపురం, అక్బర్ ఆబాదు, శ్రీకొలను, జువ్వలగుంటపల్లి, హసనాపురం, అక్బరాబాద్, ఎఎస్‌పేట, అనుమశముద్రం, గుడుపాడు పెద్ద అబ్బిపురం, రాజవోలు, చౌటబీమవరం, దుబాగుంట గ్రామాలలో వైసిపి, కావలియడవల్లి వెల్లులగుంట, చిరమన, మామిడి చెట్లపల్లి, కుప్పురుపాడు, పొనుగోడు, గ్రామాలలో టిడిపికి ఆధిక్యం వస్తుందని పలువురు నాయకులు లెక్కలలో ఉన్నారు. ఏదేమైనా మంగళవారం ఎన్నికల కౌంటింగ్‌లో పూర్తి సమాచారం తెలుస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

పోలంరెడ్డి మామ కోటారెడ్డి మృతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నివాళులర్పిస్తున్న దినేష్‌రెడ్డి

మండలం లోని లేబూరు గ్రామ వాస్తవ్యులు మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మామ కట్టంరెడ్డి కోటారెడ్డి సోమవారం మరణించారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కోవూరు మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆయన స్వగ్రామం లేబూరు గ్రామానికి విచ్చేసి కోటారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోటారెడ్డి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. పలువురు టిడిపి నేతలు, వారి బంధువులు కోటారెడ్డి పార్థివదేహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. మంగళవారం కోటారెడ్డి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

మలేరియా నివారణపై ర్యాలీ

ప్రజాశక్తి-ఉదయగిరి

గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శివ కల్పన ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీని సిబ్బంది నిర్వహించారు. సోమవారం స్థానిక పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక పిహెచ్‌సి వైద్యులు శివకల్పన సూచనలతో కీటక జనిత వ్యాధులైె మలేరియా, డెంగీ, చికున్‌గున్యా గురించి అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే - ఫ్రైడే కార్యక్రమంలో నిబద్ధతతో పాటించాలన్నారు. తద్వారా కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. రాత్రి నిద్రించు సమయంలో శరీరాన్ని పూర్తిగా కప్పి ఉండే లేత రంగు దుస్తులు ధరిస్తూ దోమతెరలను వాడుతూ ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్‌జి నౌషాద్ బాబు, హెల్త్ ఎగ్జిక్యూటర్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య సహాయకులు జి.శ్రీనివాసులు, షేక్.రబ్బాని, ఎం.ఎల్.హెచ్.పి కె.నాగార్జున, ఎ.ఎన్.ఎంలు నూర్జహాన్, స్వాతి, జయమ్మ, ఆశా కార్యకర్తలు, గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న సిబ్బంది

ట్యూషన్ క్లాసులు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న నిర్వాహకులు

కావలి పట్టణం తుపాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో 6, 7, 8, 9, 10వ తరగతులు చదువుతున్న ఆడపిల్లలకు సంయుక్త సేవాసంస్థ సభ్యులు సహకారంతో ఉచిత ట్యూషన్ క్లాసులు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎమ్.చంద్రశేఖర్ – లక్ష్మి ప్రసన్న దంపతులు, పి వి సాయి తేజ – సౌందర్య దంపతులు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, ట్యూషన్ టీచర్లు హాదియా,ఆఫ్రీన్, శంషాద్ బానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, సాయి తేజ మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో పేద పిల్లల కోసం ఉచిత ట్యూషన్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు, ఈ అవకాశాన్ని పేద పిల్లలు ఉపయోగించుకోవాలని తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మరో నూతన కార్యక్రమంలో విద్యార్థులు చేరి, మంచి విద్యను అభ్యసించాలని తెలిపారు. పిల్లలకు వారి ఆశీస్సులు అందించారు. ట్యూషన్ పాయింట్ నిర్వహణకు సహాయం అందజేస్తున్న సంస్థ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని సురేంద్ర తెలిపారు. ఈ ట్యూషన్ పాయింట్‌లో హిందీ, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులకు కోచింగ్ ఇస్తామని తెలిపారు.

కాగిత కళాకృతుల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-కోవూరు

పిల్లలలో దిగుణీకృతమైన సామర్థ్యాలను, నైపుణ్యాలను వెలికితీసి, ఆ కళలలో మరింత రాణించేలా కృషి చేయడానికే వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిణి కె.మంజులత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో సోమవారం పిల్లలకు కాగిత కళాకృతుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల్లో చదువుతోపాటు సహపాఠ్య కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాగితంతో కళాకృతులు తయారీని ఒరిగమి అంటారన్నారు. కళాకృతుల తయారీ ఒక కళని అన్నారు. అనంతరం విద్యార్థులు కాగితంతో తయారుచేసిన కళాకృతులను ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, గ్రంథపాలకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నాదెండ్ల'కు ముందస్తు అభినందనలు

ప్రజాశక్తి-కావలి

జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అత్యధిక మెజారిటీతో జనసేన ఎంఎల్ఎగా గెలవబోతున్న సందర్భంగా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ సోమవారం తెనాలి పార్టీ కార్యాలయంలో కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి, ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నాదెండ్ల మనోహర్ కూటమి ఉమ్మడి తెనాలి జనసేన ఎంఎల్ఎగా అత్యధిక మెజారిటీతో 3వ సారి గెలవ బోతున్న సందర్భంగా కలిసి, ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. తెనాలిలో అభివృద్ధి జరిగిందంటే మనోహర్ ఎంఎల్ఎగా ఉన్నప్పుడే కానీ, ఆ తరువాత ఎటువంటి అభివృద్ధికి నోచుకో లేదని, ఇప్పుడు మళ్లీ ఎంఎల్ఎగా గెలవబోవడం తెనాలి ప్రజల చేసుకోబోతున్న అదృష్టమన్నారు. మనోహర్ రాబోయే ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో మినిస్టర్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కూడా పాలుపంచుకుంటారని తన ప్రగాఢ నమ్మకం అని తెలిపారు. తెనాలి ఎంఎల్ఎగా గెలిచి పవన్‌కళ్యాణ్‌కు గిఫ్ట్‌గా ఇస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నాదెండ్ల మనోహర్‌కు అభినందనలు తెలియజేస్తున్న అళహరి సుధాకర్

ఆర్థిక సాయం చేస్తున్న బాధితుడి స్నేహితులు

రూ.30వేలు అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ వెంగళరావు నగర్ 23వ వార్డులో నివసిస్తున్న షేక్.బాదుల్లాను సోమవారం పరామర్శించి, రూ.30వేల రూపాయలు నగదుతో పాటు వారితండ్రి షేక్.ఖాసీం పండ్ల వ్యాపారం చేసుకునేందుకు నాలుగు చక్రాల తోపుడు బండిని బాదుల్లా స్నేహితులు అందజేశారు. మే 2వ తేదీన హైబీపీతో పెరాలసిస్ సోకి, కుడి కాలు, కుడిచేయి, నోటిమాట పడిపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సంగతి తెలుసుకున్న విశ్వోదయ స్కూల్ 94–95 బ్యాచ్ వారి అబ్బాయి స్నేహితులు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి తామున్నాము అని ముందుకు వచ్చారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనీభాషా, స్నేహితులు షేక్.సాదుల్లా, హర్ష, హాజరత్తయ్య తదితరులున్నారు.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2270 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep. by its Sr. Manager Law)& Authorized Officer, **...Plaintiff**
And
Sri.T.V.Seshagiri Rao **...Defendant**
To
Sri.T.V.Seshagiri Rao, S/o.T.V.Rathnaiah, Aged about 58 Years, Occ: Business, R/o. Sri Anjanadhri Modern Rice Mill, Narukuru Road, Nellore, A.P-524002.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.18,46,283-37ps_towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 02-07-2024.
In case of your failure to attend before the Court on 02-07-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా **తుంగా రాజశేఖర్‌రెడ్డి,** తండ్రి **ఆదిశేష రెడ్డి**కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూల్ వ్యవసాయ భూమిని **ఎకరాలు 15.00 సెంట్లు** సీనియర్ సివిల్ జడ్జి, కోవూరు వారు **I.A.No.12/2020 I.P.No.13/2020**లో ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం వ్యవసాయ భూమి **ఎకరాలు 15.00 సెంట్లు** అఫిషియల్ రిసీవర్ వారు **తేదీ 15.02.2021** న స్వాధీనము చేసుకొన్నారు. సదరు భూమి **ఎకరాలు 15.00 సెంట్లు తేదీ: 24.06.2024 న ఉదయం 10.30 నిమిషములకు** అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము నందు సదరు భూమిని ఒక సంవత్సరము లీజుకు అనగా **తేదీ: 30.06.2025** వరకు లీజు హక్కులను వేలం వేయుదురు. హెచ్చు లీజు దారులు **తేదీ: 29.06.2024** న సదరు భూమిని అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయమునకు స్వాధీనము చేయవలెను. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనవచ్చును. వేలం పాటలో ఎక్కువ మొత్తం పాడుకొన్న పాటదారు పూర్తి పైకము ఆరోజే చెల్లించవలెను. మిగతా విషయములు అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము పనివేళలు యందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్

ITEM No.1 : Sri Potti Sreeramulu Nellore District Registration, Buchireddipalem Sub- Registration, Dagadarthi Mandalam, Pedaputted Gramam, Ac.1.40 cents Survey No.147/B, Ac.1.18 cents, Survey No.147/A, Ac.1.02 cents Survey No. 146/B and Ac.2.02 cents, Survey No.146/A, Total Ac.5.62 cents.
తూర్పు: పారుదల కాలువ కొంత వరకు, పెనుమల్లి అశోక్ రెడ్డి భూమి కొంత వరకు, **దక్షిణం:** బెజవాడ కొండారెడ్డి భూమి, **పడమర:** పెనుమల్లి వినయ్ కుమార్ రెడ్డి భూమి, **ఉత్తరం:** పారుదల కాలువ.
ITEM No.2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కోవూరు సబ్ రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం, గండవరం రెవెన్యూ గ్రామం విస్తీర్ణం య.1.11 సెంట్లు సర్వే నెం.803–1, య.02.17 సెంట్లు సర్వే నెం.802, Ac.0.82 cents Survey No.801-1 మరియు య.5.28 సెంట్లు సర్వే నెంబర్ 801–1, మొత్తం విస్తీర్ణం 9.38 సెంట్లు ఈ క్రింది హద్దులలో **తూర్పు:** పైడేరు కాలువ, **దక్షిణం:** డ్రైనేజీ కాలువ, **పడమర :** పిట్టు ధర్మారెడ్డి భూమి, **ఉత్తరం :** తుంగ ఉపేంద్ర రెడ్డి భూమి

అఫిషియల్ రిసీవర్
నెల్లూరు.

CHANGE OF NAME

I, PATHAN SHABBEEB KHAN (Old Name), Resident at 21-2-25-B, Yahali Street, Janda Street, Nellore, SPSR Nellore Dt-524001, AP. Here by declare that I have changed my name as **PATHAN SHABBEER KHAN** (New Name), S/o. PATHAN ABDUL SATTAR.

నెల్లూరు 3వ అదనపు జిల్లా కోర్టులో
E.P.No. 776/2022
O.S.No. 119/2009
మల్లు గిరిధర్ రెడ్డి – డిక్రీ హోల్డరు
Vs
బండా శివప్రసాద్ రెడ్డి – జడ్జిమెంటు డెట్టార్

వేలంప్రకటన

పై నంబరున డిక్రీ హోల్డరు తన డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు గాను ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని **తేది:20-06-2024** న **ఉదయం 10.30 గం॥ల** మొదలు **సాయంత్రం 5.00 గం॥ల** మధ్య పై కోర్టులో కోర్టు వారిచే బహిరంగ వేలము వేయబడును. కావున పాట దారులు ఎవ్వరైననూ సదరు వేలం పాటలో పాల్గొనవచ్చును.

ఆస్థిషెడ్యూలు

Nellore Registration District - Nellore Sub Registration, Nellore City, Kothuru Panchayat, Maheswarinagar, Comprised in Sy.No:183, Nellore Bit-1, Plot No.25, Extent of 48 Ankanams and 44 Sq.ft Vacant Site, **Bounded by East:** Layout Road of 70 Feet, **South:** Nellore-Mulumudi Road of 50 Feet, **West:** The Balance of site in this plot of 70 feet and **North:** Plot No 26 of 50 feet.

DHR's Value : **Rs.22,00,000/-**
Field Assstant Value : **Rs.58,00,000/-**
Market Value : **Rs.31,77,644/-**
Date of Auction : **20-06-2024**

K.Raghunatha Reddy
Advocate for Dhr, Tekkemitta, Nellore.
Cell No: **99636 52426.**

CHANGE OF NAME

I, DEVARAPALLI VARADARAJULU (Old Name), Resident at 27-1-554/8, Flat No. 008, Balaji Sunshine Apts, Aditya Nagar, Nellore, SPSR Nellore Dt - 524002, AP. Here by declare that I have changed my name as **DEVARAPALLI VENKATARAMANA VARADARAJULU** (New Name) S/o. DEVARAPALLI SREERAMULU.

వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా **తుంగా ఉపేంద్ర రెడ్డి,** తండ్రి **ఆదిశేష రెడ్డి**కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూల్ వ్యవసాయ భూమిని **ఎకరాలు 06.81 సెంట్లు** సీనియర్ సివిల్ జడ్జి, కోవూరు వారు **I.A.No.198/ 2020 I.P.No.12/ 2020** లో ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం వ్యవసాయ భూమిని **ఎకరాలు 06.81 సెంట్లు** అఫిషియల్ రిసీవర్ వారు **తేదీ 15.02.2021** న స్వాధీనం చేసుకొన్నారు. సదరు భూమి **ఎకరాలు 06.81 సెంట్లు తేదీ 24.06.2024** న **ఉదయం 10.30 నిమిషములకు** అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము నందు సదరు భూమిని ఒక సంవ త్సరము లీజుకు అనగా **తేదీ 30.05.2025** వరకు లీజు హక్కులను వేలం వేయుదురు. హెచ్చు లీజు దారులు **తేదీ 29.05.2025** న సదరు భూమిని అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయమునకు స్వాధీనము చేయవలెను. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనవచ్చును. వేలం పాటలో ఎక్కువ మొత్తమునకు పాడుకొన్న పాటదారు పూర్తి పైకం ఆరోజే చెల్లించవలెను. మిగతా విషయములు అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము పనివేళలు యందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కోవూరు సబ్ రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం, గండవరం రెవెన్యూ గ్రామం విస్తీర్ణం య.2.81 సెంట్లు సర్వే నెం.803–1, య.01.00 సెంట్లు సర్వే నెం.802, మరియు య.3.00 సెంట్లు,సర్వే నెంబర్ 801–1, మొత్తం విస్తీర్ణం 06.81 సెంట్లు ఈ క్రింది హద్దులు: **తూర్పు:** పైడేరు కాలువ, **దక్షిణం:** తుంగ రాజశేఖర్ రెడ్డి భూమి, **పడమర :** పారుదల కాలువ, **ఉత్తరం :** కొండూరు ఉషాలక్ష్మి భూమి.

అఫిషియల్ రిసీవర్, నెల్లూరు.